విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 13 జులై 2025 పేజీలు : 5 వెల : 2.00


## ఉజ్జయిని మహంకాళి బోనాలు పట్టు

### వస్త్రాలు సమర్పించనున్న సీఎం రేవంత్ రెడ్డి



సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర జులై 13 నుండి 15 వరకు ఘనంగా జరగనుంది. ఈ బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సోమవారం రంగం (భవిష్యవాణి) కార్యక్రమంతోపాటు అమ్మవారి అంబారీ (ఏనుగు ఊరేగింపు) కూడా జరగనుంది. లక్షలాది భక్తులు హాజరయ్యే ఈ ఆషాఢ మాస ఉత్సవంలో మహిళలు అమ్మవారికి బోనం (మట్టికుండలో వండిన అన్నం, బెల్లం, పసుపు, కుంకుమతో అలంకరించిన సమర్పణ) అర్పిస్తారు.ఈ వేడుకలో భారీ రద్దీని నియంత్రించేందుకు ఆలయం చుట్టూ 2 కిమీ మేర ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దాదాపు 1,600 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. 70 సీసీటీవీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాట్లు చేసారు. ప్రతీ ఏటా ఈ జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుండి ఇసుకవేస్తే రాలనంత మంది భక్తులు హాజరవుతారు.

## నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలి



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...కరీంనగర్ విద్యాలయాలు నైతిక విలువలు కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలని, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సమాజానికి ఉపయోగపడేలా పలు సేవలు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తీగలగుట్టపల్లి లోని మహాలక్ష్మి కన్వెన్షన్ లో పారమిత విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్కూల్ లీడర్ షిప్ కాన్ఫరెన్స్ జరిగింది. మేనేజింగ్ ది చేంజ్ ఇన్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతోపాటు ఆటలు,.విజ్ఞానం సాహిత్యం వంటి ఎన్నో అంశాలతో కూడిన సమగ్ర విద్యను అందిస్తున్నారని, అయితే సమాజ సేవ కూడా ఎంతో అవసరమని అన్నారు.కరీంనగర్ జిల్లాలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మేలు చేయాలని సంకల్పించామని తెలిపారు. ప్రభుత్వ ప్రైవేటు ఎంఓయూ లో భాగంగా ప్రైవేట్ పాఠశాలలతో ఒప్పందం చేసుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టెడ్ ఎడ్, క్రీడలు, కంప్యూటర్ స్విమ్మింగ్ తదితర రంగాలలో శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు ముందుకు వచ్చిన జిల్లాలోని చాలా ప్రైవేట్ పాఠశాలలు తమ సేవా నిరతిని చాటుకున్నాయని అన్నారు. అనేకమంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా, విజయవంతంగా శిక్షణను అందించాలని తెలిపారు.గతంలో ప్రభుత్వ పాఠశాలను మధ్యాహ్న భోజన భోజన పథకంగా మాత్రమే భావించే వాళ్ళని, ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రధాన కర్తవ్యంగా మారిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో రకాల సౌకర్యాలను సమకూర్చి ప్రభుత్వ విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో బోధన అందిస్తున్నారని గుర్తు చేశారు. ఇది విద్యారంగంలో సంభవించిన గొప్ప మార్పు అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏవైనా నైతిక విలువలను కాపాడుతూ నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరూ ఎంతోమంది విజేతలను చూసి ఉంటారని, కానీ ఆ విజయం వెనక ఎంతో కృషి పట్టుదల ఉంటుందని అన్నారు. విద్యార్థులు కూడా ఏ పాఠశాలల్లో చదివినా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ గమ్యం చేరుకునేలా పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అందులో పాఠశాల విద్యార్థులు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం బాధ్యులు మధుసూదన్ రావు, యాదగిరి శేఖర్ రావు, యాదగిరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.ఎస్.వి రమణ, ప్రొఫెసర్లు రాజా రామ్ శర్మ, డాక్టర్ విద్య పాల్గొన్నారు.

## సెల్ఫీ అంటూ భర్తను నదిలోకి తోసేసిన

## భార్య అదృష్టంతో బతికిన భర్త




కర్ణాటక రాయిచూర్ జిల్లాలో జరిగింది ఈ షాకింగ్ ఘటన. భార్య భర్తలు ఇద్దరూ కృష్ణా నది బ్రిడ్జిపై వెళ్తుండగా.సెల్ఫీ తీయమని అడిగింది భార్య. ఆమె ముచ్చట కాదనకుండా సెల్ఫీ తీసేందుకు ఫోన్ తీసి. ఇద్దరినీ కవర్ చేస్తూ సెల్ఫీ తీయటం మొదలు పెట్టాడు. సడెన్ గా నీళ్లలో పడిపోవటంతో తన ప్రాణాలు నీళ్లలో కలిసిపోతాయని అనుకున్నాడు. చాలా విశాలంగా పారుతున్న నదిలో ఏ ఒడ్డుకు చేరుదామన్నా ఈదలేనంత దూరం. ఈత వచ్చు కాబట్టి.. ఈదుకుంటూ ఒక రాయిని దొరికంచుకుని.. వేలాడుతూ కూర్చుని " కాపాడండి".. అంటూ అరవటం మొదలుపెట్టాడు.అటుగా వెళ్తున్న గ్రామస్తులు చూసి.. వెంటనే తాడు సహాయంతో ఆ యువకుణ్ని కాపాడారు. నలుగురు లాగుతుండగా తాడును నడుముకు కట్టుకుని ఈదుతూ చివరికి బ్రిడ్జిపైకి ఎక్కి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ సందర్భంగా " ఎందుకు నదిలో దూకావు.." అని వాళ్లు ప్రశ్నించగా.. "నేను దూకలేదు.. నా భార్యే నన్ను తోసేసింది" అని చెప్పడంతో అందరూ షాకయ్యారు.గ్రామస్తులు నీళ్లలో నుంచి ఆ యువకుడిని కాపాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రాయిచూర్ జిల్లాలోని కడలూర్ గ్రామ సమీపంలో కృష్ణానది దగ్గర ఈ ఘటన జరిగింది. తెలంగాణలోని నారాయణపేటకు, కర్ణాటక రాయిచూర్ బోర్డర్ లో ఈ షాకింగ్ ఇన్సిడెంట్ చోటుచేసుకుంది.నువ్వే తోశావు.. నువ్వే పడిపోయావు.. బ్రిడ్జిపైనే భార్య భర్తల గొడవ:నదిలో నుంచి బయట పడిన భర్త తాటప్ప కోపంతో "నువ్వే నన్ను తోసేశావ్" అని అరుస్తుండగా.. "నేను తోయలేదు.. నువ్వే పడిపోయావ్.. " అంటూ సమాధానం చెప్పింది అతని భార్య. ఒకరిపైనొకరు నిందించుకుంటుండగా.. స్పాట్ లో బ్రిడ్జిపైనే వాదన పెరుగుతుండటంతో.. గ్రామస్తులు వాళ్ల పేరెంట్స్ కు కాల్ చేశారు. విషయం తెలుసుకున్న పేరెంట్స్ ఘటన స్థలానికి చేరుకుని వాళ్లను ఇంటికి తీసుకెళ్లారు. తర్వాత ఆ అమ్మాయి పరిస్థితి ఏంటి అనేది తెలియాల్సి ఉంది.

## సిద్దిపేట జిల్లాలో దారుణం

### ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్య




సిద్ధిపేట జిల్లాలో దారుణం జరిగింది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఓ అల్లుడు.. తన అత్తనే చంపించేశాడు.. ఈ నెల జులై 7న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అల్లుడు వెంకటేష్.. రూ. లక్షా 50 వేలు సుపారీ ఇచ్చి.. కారుతో ఢీకొట్టించి అత్తను హత్య చేయించాడు. తోగుట మండలం తుక్కాపూర్ దర్గా వద్ద ఈ ఘటన జరిగింది. పక్కా ప్లాన్ ప్రకారం అత్తను హత్య చేయించిన అల్లుడు గుర్తు తెలియని వాహనం ఢీకొని చనిపోయిందంటూ నమ్మించే ప్రయత్నం చేశాడు.సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేయగా అల్లుడి బాగోతం బయటపడింది. వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. తమదైన శైలిలో విచారించగా.. సంచలన విషయాలు బయటపడ్డాయి. హత్య చేసినట్టు అల్లుడు వెంకటేష్ తన నేరాన్ని అంగీకరించాడు. అత్తను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన అల్లుడు వెంకటేష్.. ముందుగానే పోస్టాఫీసు ఇన్సూరెన్స్, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్, రైతు బీమా చేయించినట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు.పౌల్ట్రీ ఫామ్ పెట్టి రూ.22 లక్షల వరకు నష్టపోయిన వెంకటేష్.. నష్టాల నుంచి బయటపడేందుకు అత్త హత్యకు ప్లాన్ చేశాడు. అత్త పేరుపై రూ.60 లక్షల వరకు ఇన్సూరెన్స్ చేసిన అల్లుడు.. పొలం పని ఉందని చెప్పి..అత్తను తీసుకెళ్లాడు. దృశ్యం-2 సినిమా చూసి అత్తను హత్య చేయించాడు. కారుతో ఢీకొట్టి చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాడు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పర్వత ప్రాంతం గుహలో మహిళ జీవనం...




కర్ణాటకలోని ఉత్తర కన్నడ జిల్లా గోకర్ణ సమీపంలోని రమతీర్థ పర్వత ప్రాంతంలోని ఒక దట్టమైన అడవిలో ఉన్న గుహలో ఓ రష్యన్ మహిళ, ఆమె ఇద్దరు పిల్లలు జీవిస్తున్న ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. 40 ఏళ్ల రష్యన్ మహిళ నినా కుటినా ఆమెను "మోహి" అనే పేరు కూడా పిలుస్తారట. గుహలో ఆమెతోపాటు ఆమె పెద్ద కుమార్తె ప్రేమా (సుమారు 6.5 ఏళ్లు), చిన్నారి ఆమా (4 ఏళ్లు) ఉన్నారు. రోజూ గోకర్ణ రమతీర్థ పర్వతాన్ని సందర్శించే ట్రెక్కర్లు గుహ వెలుపల బట్టలు ఆరేసి ఉండటం చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో జులై 9, 2025న పోలీసులు గుహను పరిశీలించగా అక్కడ ఈ రష్యన్ మహిళ తన ఇద్దరు పిల్లలతో నివసిస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది.ఆధ్యాత్మిక శాంతి కోసం ఇండియాకు వచ్చిందని, ప్రత్యేకించి గోకర్ణ వంటి పవిత్ర ప్రదేశాలలో ధ్యానం, సాధన కోసం గుహలో ఉండటాన్ని నినా అభిరుచిగా భావించిందట. ఆమెకు ప్రకృతి, ప్రశాంతత అంటే మక్కువ ఉండటంతో పిల్లలతో సహా గుహలోకి ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.సుమారు పదిహేను రోజులుగా గుహలో ఉంటున్నారు. తినేందుకు కొద్దిపాటి వండ్లు,ప్రకృతి వనరులు ఉపయోగించుకున్నారట. విద్యుత్, నీరు లేకుండానే గుహలోనే ఉండిపోయారు. పోలీసులు రక్షించిన సమయంలో తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ, తగిన భద్రతా వసతులు లేకుండా గుహలో ఉండటం వల్ల వారు ప్రమాదంలో ఉన్నట్టు చెబుతున్నారు అధికారులు.

# ఆపన్న హస్తం సేవలు అభినందనీయం



**గజ్వేల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఆకలికి అన్నము వేదనకు ఔషధం లాగా ఆపద లో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తున్న గజ్వేల్ ఆపన్న హస్తం సేవా బృందానికి అభినందనలని లోక్ సత్తా ఉద్యమ సంస్థ ఉభయ తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు అన్నారు 2017లో ఏర్పడిన ఆపన్న హస్తం ప్రతినెల ఒక్కొక్క సభ్యుడు 200 రూపాయల చొప్పున విరాళం ఇస్తూ ఇప్పటివరకు ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం చేసే 106 కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు గజ్వేల్ లోని కోలా అభిరామ్ గార్డెన్ లో జూలై 12 శనివారం జరిగిన ఆపన్న హస్తం సభ్యుల కుటుంబ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రామ్మోహనరావు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన గజ్వేల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదా మాట్లాడుతూ యువత మద్యం మత్తు పదార్థాల బారిన పడకుండా చైతన్య వారిలో సరైన చైతన్యం తీసుకురావడానికి ఆపన్న హస్తం సంస్థ పని చేయాలని కోరారు రాసి కంటే వాసి ముఖ్యమని ఆపన్న హస్తం చేస్తున్న సేవా కార్యక్రమాలు మిగతా స్వచ్ఛంద సంస్థలకు స్ఫూర్తినిస్తున్నాయని సరస్వతీ శిశు మందిర్ గజ్వేల్ ప్రధాన ఆచార్యులు,వ్యాఖ్యాత హరిణ పవన్ అన్నారు. సామాజిక దురాచారాల మీద యువతను మేల్కొల్పాలని మరో అతిథి రాష్ట్రపతి జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశ బోయిన నర్సింలు అన్నాడు ఈ కార్యక్రమానికి ఆపన్న హస్తం అధ్యక్షులు కే బాలచంద్రం అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీనివాస్ ఆపన హస్తం ఇప్పటివరకు చేసిన కార్యక్రమాల నివేదిక చదివారు.కోశాధికారి కొల్లూరి శ్యాంప్రసాద్ ఇప్పటివరకు ఆపన్న హస్తం అందించిన సేవల జమా లెక్కల ఖర్చులు సభ్యులకు వివరించారు ఆపన్న హస్తం కుటుంబ సమ్మేళనానికి సుమారు హాజరైన అనేకమంది సభ్యులు తమ సేవా కార్యక్రమాల సమాహారాన్ని వివరించారు. ఆపన్న హస్తం సభ్యులు తమ తమ కుటుంబ సభ్యులతో కలసి సుమారు 300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాహనదారులు మద్యం సేవించి చిక్కుల్లో పడొద్దు




**-సీపీ సన్ ప్రీత్ సింగ్...**

**హానుమకొండ జులై 12(మనవార్త ప్రతినిధి)**:వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని,అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవిచూస్తున్నాయని,ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరఫున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# సమాజ సేవలో ఫొరెన్సిక్ వైద్యుల పాత్ర ప్రధానం



**-విభాగాదధిపతి డాక్టర్ లక్ష్మణ్ రావు...**

**హనుమకొండ జులై 12(మనవార్త ప్రతినిధి)**:నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ మరియు కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు.కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ ఐ భవన్లో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు శనివారం సాయంత్రం జరిగింది. ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు.నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ,నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ,కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు.రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు.సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య,ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా,ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్యవిభాగాధిపతి డాక్టర్ శ్రీధరరాచారి,గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్,కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు.అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

# ఎన్నికల్లో బీసీలకు 42 % క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవటం




**-ఎవెమ్మెల్సీ కవితక్క దశల వారి పోరాటమే తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డి వీరన్న..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 12 (మన వార్తా ప్రతినిధి )**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ఏదైతే ఉందో 42% స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అవకాశం కల్పిస్తామని దానిని అమలు చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎంఎల్సి కవితక్క గత సంవత్సరం కాలం నుండి, దశల వారి పోరాట ఫలితంగానే, కాంగ్రెస్ ప్రభుత్వం , దిగివచ్చి, నిన్న క్యాబినెట్ నిర్ణయం చేయడం జరిగిందని. తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, డి వీరన్న, అన్నారు. ఈరోజు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యుల సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు వచ్చిన సందర్భంగా అపూర్వ స్వాగతం పలికి ఆదరించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 56% ఉన్న బీసీలు, అన్ని రకాలుగా విద్యాపరంగా ఉద్యోగాలపరంగా రాజకీయపరంగా ఆర్థిక పరంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని దీనికి ప్రధాన కారణం ఈ ఈ దేశంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు వచ్చిన తర్వాత 56 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, బీసీలు వెనకబడుతనానికి వారిని మోసగిచ్చింది కాంగ్రెస్ పార్టీని ఇప్పటికైనా అది గుర్తించి కవితక్క వెంటపడి చేసిన పోరాటానికి దిగొచ్చిన ప్రభుత్వం అనివార్యంగా 46% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించడానికి ముందుకు వచ్చిందని, ఆయన అన్నారు ఇది ముమ్మాటికి కవితక్క పోరాట ఫలితమే అని మరోసారి తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో శివ నాయక్, సురేష్ హరికృష్ణ రాంబాబు ముజాహిద్, గిరి శివ రాంబాబు కృష్ణ సంజు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని అయిలయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రాజ్య సభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 12మన వార్త ప్రతినిధి**
సీపీఎం రాష్ట్ర నాయకులు అమరజీవి కామ్రేడ్ కాసాని ఆయిలయ్య చిత్ర పటానికి కాసాని అయిలయ్య నివాసం లో ఎంపీ రాజ్య సభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి గారు పూల మాల వేసి నివాళి అర్పించారు,కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ రాజ్య సభ సభ్యురాలు రేణుక చౌదరి కాసాని ఆయిలయ్య కుమార్తె జ్యోతి ని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని ఆమె తెలిపారు.ఈ సందర్భం గా కాసాని అయిలయ్య లక్ష్మీ తో ఉన్న సంబంధాన్ని కొనియాడారు.ప్రజల కోరిక మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి కు కాసాని ఆయిలయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారు, బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. మండలం లోని సమస్యల కు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్.ధర్మ వీర్ల రమేష్ పార్టీ మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతి రావు, గండమల భాస్కర్,చింతల శ్రీను,ఉడుగుల శ్రీకాంత్,నల్లగోపు పుల్లయ్య,బచలకూర శ్రీను,నర్రా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల కేంద్రంలో సులబ్ కాంప్లెక్స్ మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్న మహిళలు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 12 (మన వార్త ప్రతినిధి**
సుజాతనగర్ మండల కేంద్రంగా ఏర్పడిన తర్వాత సుజాతనగర్ పరిసర ప్రాంత ప్రజలు మహిళలు విద్యార్థులు అధిక సంఖ్యలో వస్తు వెళ్తుంటారు వారి వారి పనుల నిమిత్తం ఆఫీసులు ప్రయాణం చేసేవారు కాలేజీకి వెళ్లే విద్యార్థులు స్కూల్ కి వెళ్లే విద్యార్థినీలు బ్యాంకు పనిమీద వస్తున్న మహిళా మణులు ఇంకా చెప్పుకుంటూ పోతే కిరాణా కొట్టు ఫ్యాన్సీ దుకాణాలు అలాగే ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసుల్లో పనిచేసే వారు రకరకాలుగా మండల కేంద్రానికి వస్తే వెళ్తున్నారు ఆ క్రమంలో వారి వారి సొంత పనులు (మూత్ర విసర్జన) చేయాలన్న చాలా అవస్థలు పడుతున్న పరిస్థితి ఇటువంటి పరిస్థితిని గమనించిన కొందరు వాట్అప్ గ్రూపుల్లో ఫేస్ బుక్ తదితర ప్రచార మాధ్యమాలలో ఈ విషయాన్ని (మెసేజ్) సందేశం రూపంలో పెట్టడం జరిగింది కానీ ఇప్పటివరకు కూడా ఈ సమస్యకు మార్గం తెలియని పరిస్థితి ఇప్పటికైనా సంబంధిత అధికారులు గాని ప్రజాప్రతినిధులు మేధావులు ఈ సమస్యను గుర్తించి వెంటనే తగు మార్గం చూపాలని సుజాతనగర్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా ఈ సమస్యను గుర్తిస్తారని వెంటనే సమస్యకు పరిష్కార ని చూపుతారని మహిళలు విద్యార్థినిలు ఎదురుచూస్తున్నారు.

# బాచుపల్లిలోని ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నిజాంపేట్, జూలై 12,(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి,ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ వాసుల విన్నపం మేరకు లిమాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ లో పర్యటించడం జరిగింది. గేటెడ్ కమ్యూనిటీ ప్రజల రహదారి సమస్యను తెలుసుకొని ఆ ప్రాంతం ప్రజలకు జరుగుతున్న అన్యాయం పట్ల సంబంధిత అధికారులతో మాట్లాడారు.అనంతరం ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా 100 అడుగుల రహదారి ప్రవేశపెట్టే ప్రయత్నాలు నిలిపివెయ్యాలని సంబంధిత అధికారులను కోరారు..ఎన్నో సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను భయభ్రాంతులకు గురిచేయొద్దన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మీడియాతో మాట్లాడుతూ ప్రణీత్ ఆంటీలియా గేటెడ్ కమ్యూనిటీ గుండా ఏర్పాటు చేసే రహదారి ప్రయత్నలను తీవ్రంగా ఖండించారు.. రియల్ ఎస్టేట్ భడా వ్యాపరులు వారి స్వలాభ ప్రయోజనాల కోసం ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుత్రోవ్వా పట్టించే ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు..ప్రణీత్ ఆంటీలియా కాంపౌండ్ వెనుక భాగంలోని భూమి సర్వే నం.170 మరియు ఉప సర్వే నంబర్లు, నిషేధిత జాబితాలో ఉన్నాయని..అదేవిధంగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు..ఈ భూమిని సర్వే జరిపించి మల్లంపేట నివాసితుల కోసం కమ్యూనిటీ హాల్ ,ఫంక్షన్ హాల్ వంటి ప్రజా ప్రయోజనార్ధ కార్యక్రమాల కోసం వినియోగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఆంటీలియా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ రాజ్ రెడ్డి గార్లతో పాటు కమ్యూనిటీ వాసులు, అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్ ) నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 11 మనవార్త (ప్రతినిధి)**
ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల కేంద్రంలఏ ఐ వై ఎఫ్ జిల్లా కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య ( ఏఐవైఎఫ్) సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసనగ చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న తరుణంలో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామని డిమాండ్ చేశారు.జాతనగర్ మండల అధ్యక్షులు అజ్మీరా కళ్యాణ్ గారు,దారావత్ నరేష్ గారు, భూక్య చక్రవర్తి గారు, భూక్య నరేష్ గారు,బానోత్ దేవేందర్, అజ్మీరా సురేష్, భూక్య గణేష్, బోడ హర్ష, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయం చారిత్రాత్మకం...



**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు..**

**పెబ్బేరు.జూలై 12 (మన వార్త ప్రతినిధి)**
పేద బడుగు బలహీన వర్గాలకు, బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు.ఇచ్చిన మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు.42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై బీసీ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, తెలంగాణ అంతా పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి పెబ్బేరు పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు ధన్యవాదాలు తెలిపారు.

# ఆషాఢ మాసం పూజలకు వాసవి మాత ఆలయం ముస్తాబు



**-శాకాంబరి మాతగా వాసవి మాత అలంకరణ..**

**-కూరగాయలతో వాసవి మాత ఆలయం ముస్తాబు..**

**గజ్వేల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆషాఢ మాసం పూజలు,అమ్మవారికి శాకాంబరీ అలంకరణ గోరింటాకు సమర్పణ కార్యక్రమాలకు ఆలయం ముస్తాబయింది శనివారం ఆర్యవైశ్య నాయకులతో కలిసి నాచారం దేవస్థానం డైరెక్టర్ ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, గంగిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆషాఢమాసం వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజల లో భాగంగా ఆదివారం 13 - 07 - 2025 రోజున ఉదయం నుండి ఆలయంలో విశేష పూజలు, సామూహిక వాసవి పారాయణం, భగవద్గీత పరాయణం, వాసవి మాతకు శాకాంబరీ మాతగా అలంకరణ గోరింటాకు సమర్పణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో కలిసి అందరూ పాల్గొని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలు పొందాలని అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



**చిన్న శంకరంపేట జూలై 12(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల పరిధిలోని రామాయపల్లి గ్రామానికి చెందిన కొంసాని కిష్టారెడ్డి తల్లి అనసూయ ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు పట్లోరి రాజు, తాజా మాజీ సర్పంచ్ పోచయ్య మండల నాయకులు గొండా స్వామి, ప్రభాకర్, సుధాకర్ నాయక్, లాలు నాయక్, తిగుల స్వామి, బండారు నెల్లూరు, అత్తిలి నాగరాజు, ఇమ్మడి నరేష్, మల్లేశం, తిరుపతి, ధర్మారెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**చిన్న శంకరంపేట జూలై 12(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
బాదిత కుటుంబానికి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన నర్సింలు ఇటీవల మృతిచెందగా బాధ్యత కుటుంబానికి లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ 5000 రూపాయల నగదు తో పాటు బియ్యం నిత్యవసర వస్తువులను అందచేశారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, ప్రసాద్, రాజు, నరేష్, దుర్గయ్య, బాలు, యాదగిరి, తదితరులు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓ పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే




**-ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఇటివల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్ట తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓహొదుడుక రామకృష్ణను శనివారం రోజున భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యలు కలసి పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.హొత్వరలో పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎమ్మెల్యే వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి , యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి , మాజీ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్ , మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్ , కళ్ళెం జహంగీర్ , ఇంజ నరేష్ , ప్రశాంత్ , కోల కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ఆపన్నహస్తం మిత్ర బృందం ఆత్మీయ సమావేశం




**గజ్వేల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆపన్నహస్తం మిత్ర బృందం గజ్వేల్ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ సైదా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం ఉండాలని ఆపన్నహస్తం మిత్ర బృందం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని, చిరు వ్యాపారులు ప్రతి నెల 200 రూపాయలు జమ చేసుకుని అత్యంత పేద వారికి ప్రతి నెల ఒక సేవా కార్యక్రమం నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు జెసిబి పట్టువేత




**-ఎస్సై సిరిసిల్ల అశోక్..**
**ఇల్లంతకుంట జులై 12 (మన వార్త ప్రతినిధి):**
అనుమతులు లేకుండా వరద కాలువ మట్టి రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్ ఒక జెసిబి ని శనివారం రోజున టాస్క్ ఫోర్స్,ఇల్లంతకుంట పోలీసులు పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు.వివరాల ప్రకారం మండలంలోని గాలిపెల్లి గ్రామ శివారులోని వరద కాలువ పక్కన ఉన్నటువంటి మట్టిని అక్రమ రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారంతో ఇల్లంతకుంట పోలీసులు,టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా చేసిన దాడిలో ట్రాక్టర్లను,జెసిబిని పట్టుకొని మట్టి తరలించుటకు ఏమైనా అనుమతి ఉందా అని అడగగా వారు ఎటువంటి అనుమతి పత్రాలు చూపించనందున,ఆ నాలుగు టాక్టర్లు,ఒక జెసిబిని సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ,ప్రవేట్ భూములలో తవ్వకాలు కానీ మట్టి రవాణా చేయుట కానీ సంబంధిత శాఖల వద్ద అనుమతి తీసుకోవాలి లేనిచో వారిపైన చట్ట ప్రకారం వాహనాలు సీజ్ చేసి,చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం



**వేములవాడ , జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి, ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణను మరింత బలోపేతం చేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీర్నపల్లి పోలీస్ స్టేషన్ భవన కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు స్థలం కేటాయించగా అట్టి స్థలంలో భూమి పూజ కార్యకమనికి ముఖ్య అతిథులుగా హాజరైన ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే. ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ.వీర్నపల్లి లో రెండు ఎకరాలలో నూతన పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించడం జరిగిందని తెలిపారు.జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న ప్రాంతం వీర్నపల్లి అని, ఈప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడం యంత్రాంగం భాధ్యత అని అన్నారు.పేద ప్రజలకు న్యాయం చేకూర్చేలా పోలీసులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ.ఆధునిక సాంకేతికతను వినియోగించుకోని ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందన్నారు.పోలీసు వ్యవస్థలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన భద్రత వ్యవస్థను నెలకొల్పడం జరుగుతుందని,శాంతి భద్రతల ఎక్కడ అదుపులో ఉంటాయో అక్కడ అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎస్పీ అన్నారు.శాంతిభద్రతలను పర్యవేక్షించడంలో భాగస్వామ్యమై ప్రజలకు మరింత రక్షణగా ఉంటూ వీర్నపల్లి మండల ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో నూతన హంగులతో పోలీస్ స్టేషన్ భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కె. కె మహేందర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి,ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం,ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం



**-సీఎం మంత్రుల చిత్రపటాలకు పాలభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు..**
**శంకరపట్నం:జూలై12(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**తెలంగాణ రాష్ట్ర కేబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు జూలై 10 అని టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పిటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి,మంతులు,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుతో బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా లబ్ధి పొందుతారన్నారు.రాజ్యాంగ రక్షణ బీసీలకు లేదని ఆలోచన ఉన్న సమయంలో ఇప్పుడు అలాంటి భావన తొలగిపోవడానికి ఆస్కారం ఏర్పడిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఈ నిర్ణయం తీసుకుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ఇది ప్రజలు గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగట్టు ఆలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, నాయకులు గాజుల శ్రీనివాస్, చింతం రాజేశం,తాడిచెర్ల తిరుపతి,గడ్డం సంపత్,తాడిచెర్ల రాజయ్య,బొంతల శ్రీనివాస్,బొంగోని శ్రవణ్,చల్లా రాజ్ కుమార్,పూరేళ్ల ప్రశాంత్,భూమ ప్రవీణ్,బోగ అరుణ్,ఎండీ ఆదిల్,తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్...




**-బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు..**
**-ఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం..**
**-స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ , మండల , జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య , ఉద్యోగాలు , స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది.ఇందులో ఎస్సీ , ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం , ఎస్సీలకు 17 శాతం , 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా , బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా , 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించి నప్పటికీ , 76 స్థానాల్లో , సర్పంచ్ స్థానాలను 70 కేటాయించి నప్పటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు , ఎంపీటీసీ స్థానాలు 57 , సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ , ఎస్సీ , ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే , మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో చేరిన నాయకులు..



**గజ్వేల్ జూలై 12 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు కార్యాలయంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్ సమక్షంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నుండి సిద్ధి నవీన్ వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ నుండి నరెడ్ల శ్రీ వర్ధన్ రెడ్డి, ఎర్రవడ యాదగిరి, పదో వార్డు నాయకులు తుం గోపి లు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సింగం సత్తయ్య మాజీ జడ్పిటిసి, బిజెపి సీనియర్ నాయకులు నత్తి మల్లేశం ముదిరాజ్, మనోహరాబాద్ సాయి,బిజెపి గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, కొ-కన్వీనర్ ఎల్కంటి సురేష్, గజ్వేల్ రూరల్ మండలం అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, బిజెపి నాయకులు కుమ్మరి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లు కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు



**–పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి..**

**పెబ్బేరు.జూలై12 (మన వార్త ప్రతినిధి)** ట్రాక్టర్ డ్రైవర్లు కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే జరిమానా విధించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడపడం వల్ల రోడ్లు డ్యామేజ్ అవుతాయన్నారు.వర్షాకాలం ప్రారంభం కావడంతోపాటు రోడ్డు ఉపరితలాలకు జరిగే నష్టం, ప్రజా భద్రతకు కలిగే నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే, ప్రజా రహదారులపై ట్రాక్టర్ కేజ్ వీల్స్ వాడకం గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుంది తెలిపారు. ట్రాక్టర్ కేజ్ వీల్స్ పదునైన ప్రొజెక్షన్లు రోడ్డుకు నష్టాన్ని కలిగిస్తాయన్నారు.ఈ విషయంలో ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లు సహకరించాలని సూచించారు.లేదంటే మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మల్యాల మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా అజారుద్దీన్



**మల్యాల, జులై 12(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా అజారుద్దీన్ నియమితులయ్యారు. మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన ఇతను మండల తాజా మాజీ కోఆప్షన్ సభ్యులుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు, రానున్న ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడానికి ఈ నియామకాన్ని ప్రకటించినట్లు మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సాగర్ రావు, మధుసూదనారావు, బద్ధం తిరుపతి రెడ్డి, కొమురయ్య, సామల దేవరాజాం, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైకోర్టు లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ




**వేములవాడ , జూలై 12 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వరం దేవస్థానాన్ని హైకోర్టు, తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచనాలతో ఆహ్వానించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాజన్నకు కోడె ముక్కులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారి కుటుంబానికి ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రము ప్రసాదము అందజేశారు.వారి వెంట వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ మరియు వేములవాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అగ్ర ప్రవీణ్ కుమార్ ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# చిన్న నాటి గురువుకి చిరు సన్మానం



**ఇల్లంతకుంట జూలై 12 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో గోపు రాజారెడ్డి రిటైర్డ్ టీచర్ ను,వంతడుపుల గ్రామానికి చెందిన సామ ఎల్లారెడ్డి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ సూపర్ ఇండెంట్ రిటైర్డ్ అనే వ్యక్తి చిన్ననాటి గురువుని గుర్తు చేసుకుని గురు పూర్ణిమ సందర్భంగా శనివారం రోజున గోపు రాజారెడ్డి సార్ కి చిరు సన్మానం చేసి గురుభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా గోపు రాజిరెడ్డి మాట్లాడుతూ గురు పూర్ణిమ సందర్భంగా గురువును గుర్తుచేసుకొని గౌరవించే సంప్రదాయం అనాదిగా ఉన్నదని గుర్తు చేశారు.నా శిష్యుడైన సామ ఎల్లారెడ్డి రిటైర్డ్ అయి ఉన్నప్పటికీ చిన్ననాడు చదువు చెప్పిన నన్ను గుర్తు పెట్టుకొని నా స్వగ్రామానికి మా ఇంటికి వచ్చి గౌరవించడం పట్టలేని ఆనందానికి గురి చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.మండలంలో వెల్జిపూర్,వంతడుపుల,గాలిపల్లి గ్రామాలలోని పాఠశాలలో పనిచేసినట్లు ఆ గ్రామాలలో అనేకమంది శిష్యులు ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు,చాలామంది నా శిష్యులు ఉన్నత స్థాయిలో మించి పరిస్థితుల్లో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సాంబ బాల రెడ్డి,భూమల్ల అనిల్ కుమార్,దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,పెంటల వేణు,మెడ కొక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకుని వాహనాలను స్వాదీనం జహీరాబాద్ పోలీస్

**జహీరాబాద్, జులై 12 (మన వార్త):** ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకుని, 13 ద్విచక్రవాహనాలు స్వాదీన పరుచుకున్నట్లు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు డిఎస్పీ సైదా, సీఐ శివలింగం, ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ నుండి బీదర్ వైపుకు వెళ్ళు జాతీయ రహదారి 65 రోడ్డు పై ఓవర్ బ్రిడ్జ్ కింద జహీరాబాద్ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేశారు. ముగ్గురు వ్యక్తులు టిఎస్ 15 ఈవై 8945 గల పల్సర్ ద్విచక్రవాహనంపై జహీరాబాద్ నుండి బీదర్ వైపు వెళుతున్న వారిని ఆపగా పారిపోవుటకు ప్రయత్నించారు. వారిని వెంబడించి పట్టుకుని విచారించగా ఒకరు యండి ఫరూఖ్ (19) తండ్రి మహబూద్ మియా, గోలేఖానా, మరొకరు అంజాద్ పాషా (26) తండ్రి చంద్ పాషా, షాగంజ్ క్రాంతి గణేష్ మందిర్, ఇంకొకరు లహెక్ (22) తండ్రి మన్సూర్ మియా, గూనెల్లి బీదర్ జిల్లా, కర్నాటక రాష్ట్రం అని తెలిసింది. వీరు నాలుగు సంవత్సరముల నుండి జహీరాబాద్, సదాశివపేట్, సంగారెడ్డి, హైదరాబాద్ పట్టణాలలో వాహనాలను దొంగతనం చేశారు. వీరి వద్ద నుండి 13 ద్విచక్ర వాహనాలను, కొన్ని వెహికిల్ స్క్రాబ్ పార్ట్స్ విడదీసి అమ్మారు. పట్టుబడ్డ వాహనాల విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందన్నారు. దొంగలను పట్టుకోవడానికి కృషి చేసిన ఐడి పార్టీ సిబ్బందిని, పట్టణ ఎస్ఐ ని, హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, కానిస్టేబుళ్లు సంజీవ్ రావు, ఓందేవ్, అస్లామ్, ఆనంద్, హరినేత్ర లను ఎస్పీ, డిఎస్పీ, సిఐ లు అభినందించారు.

# మనసున్న మహారాజు బీర్ల అయిలయ్య



**–ఆలేరు పేద ప్రజలకు తన జీతాన్ని అంకితమిచ్చిన ప్రభుత్వ విప్..**

**–అన్నా అంటే..నేనున్నా అన్ని ముందుకొచ్చి ఆదుకునే నేత ఆలేరు శాసనసభ్యులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ విప్ గా , శాసన సభ్యులుగా ప్రభుత్వం నుంచి వస్తున్న తన జీతాన్ని ప్రతినెల ఆలేరు నియోజకవర్గంలోని పేద ప్రజలకు పంపిణీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. దేశంలోనే ఏ ప్రజా ప్రతినిధి కూడా ఇప్పటివరకు ఇలాంటి సంచలన నిర్ణయం తీసుకున్నట్లు లేరని రాజకీయ విశ్లేషకులు అభి ప్రాయపడుతున్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపుగా 18 నెలల జీతాన్ని పేదలకు పంపిణీ చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే జీతంలో కేవలం 9 రూపాయలు మాత్రమే తన అవసరాల కోసం తీసుకుంటూ మిగతా డబ్బులను ఆలేరు నియోజకవర్గంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం ఖర్చు చేస్తున్న బీర్ల ఆయిలయ్యకు అందరూ హాట్స్ ఆఫ్ చెప్పాల్సిందే. కాగా శనివారం రోజు ఆలేరు మండలం కొలనుపాక గ్రామ వాసి రాకేష్ అనే నిరుపేద విద్యార్థికి బిటెక్ చదువు కోసం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తన నెల జీతంలో నుండి ఆర్థిక సహాయం ఆ విద్యార్థికి అందజేశారు. విద్యార్థి తండ్రి అయిన నగేష్ కు కళ్ళు కనిపించకపోవడంతో ఎలాంటి ఉపాధి లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యని వారు ఆశ్రయించారు. బీర్ల అయిలయ్య తన నెలసరి జీతంలో నుండి కొంత వారికి సహాయం చేశారు. శుక్రవారం రోజు ఆలేరు మండలం మందన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన అయిల వినోద్ , బేతి ఆంజనేయులు ఇరువురి బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇదేకాక మరెన్నో సేవ కార్యక్రమలు ఆర్థిక సహాయలు చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బీర్ల ఆయిలయ్య కుటుంబం చల్లగా ఉండాలని ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలు కోరుకుంటున్నారు.

# ఖాజీపేటలో జాతీయ స్థాయి ఖోఖో పోటీలు




**–ఉనికిచర్లలో స్పోర్ట్స్ స్కూల్, మినీ స్టేడియం..**

**–రాష్ట్ర ఖోఖో సంఘం అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి...**

**హనుమకొండ జిల్లా జూలై12 (మనవార్త ప్రతినిధి):** రాష్ట్ర క్రీడా చరిత్రలో తొలిసారిగా సీనియర్ నేషనల్ ఖోఖో ఛాంపియన్షిప్ కు ఖాజీపేట ఆతిథ్యమివ్వనున్నట్లు తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ ,రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి తెలిపారు.ఈ మేరకు వరంగల్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని శ్యామల గార్డెన్ లో ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా,సౌత్ జోన్ ఖోఖో అసోసియేషన్ చైర్మన్ ఎన్నికైన జంగా రాఘవరెడ్డి, కేకేఎఫ్ఐ ఉపాధ్యక్షుడు సీతారాంరెడ్డి,కేకేఎఫ్ఐ కార్యవర్గ సభ్యులు ఎన్,కృష్ణమూర్తి,ప్రసాద్, సౌత్ జోన్ ఖో ఖో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడుగా ఎన్నికైన మహేందర్ రావు లకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఖోఖో ఫెడరేషన్ లో ప్రతిష్టాత్మకమైన ఎథిక్స్ కమిటీ కన్వీనర్ గా తన ఎన్నికకు సహకరించిన ఖోఖో ఫెడరేషన్ బాధ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో క్రమశిక్షణతో కూడిన ఖోఖోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జాతీయస్థాయి వేదికగా తెలంగాణ క్రీడాకారులు రాణించేందుకు దాదాపు 12 లక్షలతో ఖోఖో మ్యాట్లను అందించినట్లు చెప్పారు.జాతీయ స్థాయి సీనియర్ ఖోఖో పోటీలు విజయవంతంగా నిర్వహణకు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రానికి ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో కీలక పదవులను లభించడం సంతోషదాయకమన్నారు.ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్రంలో ఈ క్రీడా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో జాతీయస్థాయి పోటీలను విజయ వంతంగా నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం వరంగల్ జిల్లా ఖోఖోఅసోసియేషన్ తో పాటు,రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఖోఖో అసోసియేషన్లు,తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్,అథ్లెటిక్స్, రెజ్లింగ్,జూడో అసోసియేషన్ ల ఆధ్వర్యంలో జంగా రాఘవరెడ్డిని సన్మానించి పత్రాలు,జ్ఞాపికలు అందజేసి గజమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఖోఖో అసోసియేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కత్తి కుమారస్వామి,తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం అధ్యక్షుడు బి. కైలాసం యాదవ్ తెలంగాణ అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్,రెజ్లింగ్ అసోసియేషన్ ల ప్రధాన కార్యదర్శులు కే సారంగపాణి, శ్యామల పవన్ కుమార్, మహమ్మద్ కరీం,వరంగల్ జిల్లా క్రీడా సంఘాల బాధ్యులు పి రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లిల్లీ ఫ్లోరెన్స్, సాంబశివరావు, ఖో ఖో అసోసియేషన్ బాధ్యులు రాజారపు రమేష్, సురేష్ , స్వప్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి తిరుమల శ్రీనివాసుడికి ఘనంగా వసంతోత్సవ సేవ




**–స్వర్ణగిరి క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు గోపుష్ప దర్శన భాగ్యం..**

**–స్వర్ణగిరీశుని నిత్య కళ్యాణ మహోత్సవం..చూసి తరించిన భక్తజనం..**

**–మాడవీధులలో పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి తీరువీధి ఉత్సవ సేవ..**

**–స్వర్ణగిరి జల నారాయణుడికి ఘనంగా నక్షత్ర హారతి సమర్పణ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 12 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకు వచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు.ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3200 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో కొలువుదీరి ఉన్న జల నారాయణయుడికి ఆలయ అర్చకులు నక్షత్ర హారతిని సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురలీకృష్ణ గోపికృష్ణులు తెలిపారు.



## మృతుని కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**ఆర్థికసహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

కల్వకుర్తి.జులై 12 మన వార్త ప్రతినిధి:మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు.కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన శివయ్య అనారోగ్యంతో మృతి చెందాడు .ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు,కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు,పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య,మెంటమల్లేష్,శ్రీనివాసులు,నాగేంద్రం,మొకురాలపరుషరాములు,బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శంకుస్థాపన చేసి ఏడు నెలలు గడిచినా సిసి రోడ్డు వేయరా..



**-కాకతీయ కాలనీ పేజ్ టు వాసుల ఆవేదన..**
**-ఫోన్ చేస్తే డిఈ ఫోన్ ఎత్తడు. .**
**-ఏఈ కి ఫోన్ చేస్తే నాకేం తెలవదు అంటాడు..**
**-ఇది డిఈ, ఏఈ ల నిర్లక్ష్య వైఖరి..**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 12, మనవార్త.** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ లో ఉన్నటువంటి కాకతీయ కాలనీ పేస్ టు లో జనవరి 22న మాజీ స్థానిక కార్పొరేటర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్ తో కలిసి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హంగు అర్భాటాలతో కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసిన నెల రెండు నెలల్లో సీసీ రోడ్డు వస్తుందనడంతో కాలనీ వాసుల ముఖాలు సంతోషాలతో విరిజిల్లాయి. కానీ దాదాపు ఏడు నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు సిసి రోడ్డు వేయకపోవడంతో సంబంధిత అధికారులపై కాలనీవాసులు మండిపడుతున్నారు. కాలనీవాసుల సౌకర్యార్థం త్వరగా సిసి రోడ్లు వేయాల్సింది పోయి కనీసం ఇప్పటివరకు టెండర్ ఓపెన్ చేయకపోవడంపై అధికారులు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. డిఈ కి ఫోన్ చేస్తే ఆయన ఫోన్ ఎత్తడు, ఏఈ కి ఫోన్ చేస్తే నాకు ఏమీ తెలవదు అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇస్తాడు. ఈ గుంతల మట్టిరోడ్లతో మేము నానా ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా మీరు బాధ్యత కలిగిన అధికారులు అయితే వెంటనే మా కాలనీకి సిసి రోడ్డు వేయాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని కాలనీవాసులు హెచ్చరించారు.

## పట్టణంలో రెండు దుకాణాలలో చోరీ..



**జమ్మికుంట, జులై 12( మన వార్త ప్రతినిధి ):**

జమ్మికుంట పట్టణంలో దనాల కొండయ్య కాంప్లెక్స్ లోని బ్రాండ్ కళ్యాణ్ జువెలర్స్ లో చోరీజరిగింది. షట్టర్ తాళాలు పగలగొట్టి బంగారు వెండి ఆభరణాలు ఎత్తుకెల్లినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు.సిఐ వివరాల ప్రకారం కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం కు చెందిన భోగి వంశీకృష్ణ జమ్మికుంట లోని ధనాల కొండయ్య కాంప్లెక్స్ లో కళ్యాణ్ జ్యువెలరీ షాపు నడుపుతున్నాడు.శుక్రవారం రాత్రి యదావిధిగా షాప్ ని క్లోజ్ చేసి ఇంటికి వెళ్ళాడు. శనివార%శీ% ఉదయం ఆరు గంటలకు తన షాపు పక్కన వ్యక్తి కిరణ్ అను అతడు వంశి క్రిష్ణ కు ఫోన్ చేసి మీ షాపు షట్టర్ తాళాలు పగలగొట్టి ఉందని తెలుపగా తన తండ్రి తో కలిసి షాపుకు వచ్చి చూడగా షాప్ సెటర్ తాళాలు పగలగొట్టి ఉన్నాయి. షాపులోని రెండు తులాల బంగారం మరియు రెండు కిలోల వెండి వస్తువులు చోరికి గురైందని, గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.పట్టణంలోని కొండూరు కాంప్లెక్స్ సంతోషిమాత దేవాలయం దగ్గర మహాలక్ష్మి కిరాణం లో దొంగలు పడి 20 వేల రూపాయలు ఎత్తుకెళ్లినట్లు దుకాణం యజమాని రామన్న పల్లి కి చెందిన కొలగాని గణేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. వరుస దొంగతనాలతో ప్రజలు ఆందోళన పొందుతున్నారు. పోలీస్ స్టేషన్ కు సమీపంలో వరుస దొంగతనాలు జరగడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు గస్తీని పెంచాలని కోరుతున్నారు.

## మల్లారెడ్డిని సన్మానించిన ప్రణవ్...



**జమ్మికుంట, జులై 12( మన వార్త ప్రతినిధి):**

ఇటీవల ఉద్యోగ పదవి విరమణ పొందిన కటుకూరి మల్లారెడ్డిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లి ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని,విద్యా,సంక్షేమం,మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థలో 1992 లో ఉద్యోగంలో చేరిన మల్లా రెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ గా హుజురాబాద్ ప్రాంతంలో 30 ఏళ్ళ పాటు విధులు నిర్వర్తించారన్నారు.డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది సిరిసిల్ల,జగిత్యాల సబ్ డివిజన్లో పని చేసి జూన్ 30 న పదవి విరమణ పొందారన్నారు.జర్నలిజంపై ఉన్న మక్కువతో అంతకుముందు కొన్నేళ్లపాటు రిపోర్టర్ గా పని చేసి వార్త మల్లన్న గా ఈ ప్రాంతానికి సుపరిచితుడయ్యారని,విరమణ తర్వాత కూడా ఆయన సమాజానికి సేవ చేయాలని అన్నారు.

## కంటి చూపు కోల్పోతున్న ఎంతో మందినిరుపేదల కండ్లల్లోవెలుగులునింపుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**జులై 12 మనవార్త ప్రతినిధి**
**-ఐక్యత ఫౌండేషన్ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి..**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి. కే.ఆర్. ఫంక్షన్ హాల్ లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు%ంట%టాస్క్-సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న ఉచితకంటివైద్యశిబిరాన్నిసందర్శించినఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి మాట్లాడుతూసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డినియోజకవర్గంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని గత సంవత్సర కాలంగా వెల్దండ,ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలతో పెద్ద ఎత్తున పేదప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు,వారికి కంటి ఆరోగ్యంపైఅవగాహనకల్పిస్తు,వందల మంది నిరుపేదలకు ఉచితకంటిఆపరేషన్లుచేస్తూ,అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేస్తున్నామని ఇప్పటి వరకు మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలని 20,000 మందికి పైగా సందర్శించగా వారిలో 15,000 మందికి వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామనివీటితో పాటు 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాలఆపరేషన్లువిజయవంతంగాపూర్తిచేశామని ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తూ ముందుకు సాగుతున్నాయని ఈ సేవలు ఇలాగే కొనసాగిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా వారికిఅభినందనలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు,యాదయ్య,శ్రీపతి,శేఖర్ రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


## నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా



**-హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..**
**జమ్మికుంట, జులై 12( మన వార్త ప్రతినిధి):**

నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం.జమ్మికుంట మండల%శీ%, ఇళ్ళందకుంట మండలంలోని పలు గ్రామాలతో పాటు జమ్మికుంట పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణం జమ్మికుంట మండలంలో మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజ్జిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, టేకుర్తి, మర్రివానిపల్లి, మల్యాల, లక్ష్మాజీపల్లి, కనగర్తి, ఇల్లంతకుంట గ్రామములలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.జమ్మికుంట పట్టణంలో రూ 6,20,000 విలువైన 19 చెక్కులు,జమ్మికుంట మండలంలో రూ .2,77,000 విలువైన 13 చెక్కులు, ఇల్లంతకుంట మండలంలో రూ.2,31,000 విలువైన 13 చెక్కులు పంపిణీ చేశారు.జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.తులం బంగారం ఇస్తామన్నారు, కానీ అమలు కాలేదు.కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రైతులు సాగునీటి కొరతతో బాధపడుతున్నారు.రైతు భరోసా అందరికి చేరటం లేదు.ఉచిత బస్సుపై ప్రకటనలు చేశారుగానీ, బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజల సమస్యలపై మాట్లాడితే కేసులు, అరెస్టులు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పోరాటాల్ని అణచాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలంతా మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు.నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని, ఎవరికైనా సమస్య ఉంటే అది నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తాం. పార్టీ కార్యకర్తలు మాత్రమే కాదు, వారి కుటుంబ సభ్యులు కూడా మాకు సమానంగా ముఖ్యమైనవారే అని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి రమేష్ ,సత్యనారాయణ రావు మనోహర్ రావు ,పొనగంటి సంపత్ ,తోట లక్ష్మణ్ ,తిరుపతి రావు పర్లపల్లి రమేష్ ఇల్లందకుంట మండలంలో సరిగొమ్ముల వెంకటేష్ ,చుక్క రంజిత్ ,పోడేటి రామస్వామి కొమురెల్లి ,కుమార్ ,అశోక్ ,మొగిలి, దిలీప్ రెడ్డి ,రాజు ,మహేందర్ రాకేష్ ,ఐలయ్య ,రామ్ స్వరణ్ రెడ్డి జమ్మికుంట మాజి కౌన్సిలర్లు దిలీప్ ,భాస్కర్ ,రమేష్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకుని వాహనాలను స్వాదీనపరుచుకున్న జహీరాబాద్ పోలీస్



**జహీరాబాద్, జులై 12 (మన వార్త):** ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకుని, 13 ద్విచక్రవాహనాలు స్వాదీన పరుచుకున్నట్లు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జహీరాబాద్ డిఎస్పీ సైదా తెలిపారు. డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు డిఎస్పీ సైదా, సీఐ శివలింగం, ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ సిబ్బందితో కలిసి జహీరాబాద్ నుండి బీదర్ వైపుకు వెళ్ళు జాతీయ రహదారి 65 రోడ్డు పై ఓవర్ బ్రిడ్జ్ కింద జహీరాబాద్ టౌన్ ఎస్ఐ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేశారు. ముగ్గురు వ్యక్తులు టిఎస్ 15 ఈవై 8945 గల పల్సర్ ద్విచక్రవాహనంపై జహీరాబాద్ నుండి బీదర్ వైపు వెళుతున్న వారిని ఆపగా పారిపోవుటకు ప్రయత్నించారు. వారిని వెంబడించి పట్టుకుని విచారించగా ఒకరు యండి ఫరూఖ్ (19) తండ్రి మహబూద్ మియా, గోలేఖానా, మరొకరు అంజాద్ పాషా (26) తండ్రి చంద్ పాషా, షాగంజ్ క్రాంతి గణేష్ మందిర్, ఇంకొకరు లహెక్ (22) తండ్రి మన్సూర్ మియా, గూనెల్లి బీదర్ జిల్లా, కర్నాటక రాష్ట్రం అని తెలిసింది. వీరు నాలుగు సంవత్సరముల నుండి జహీరాబాద్, సదాశివ పేట్, సంగారెడ్డి, హైదరాబాద్ పట్టణాలలో వాహనాలను దొంగతనం చేశారు. వీరి వద్ద నుండి 13 ద్విచక్ర వాహనాలను, కొన్ని వెహికిల్ స్క్రాబ్ పార్ట్స్ విడదీసి అమ్మారు. పట్టుబడ్డ వాహనాల విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందన్నారు. దొంగలను పట్టుకోవడానికి కృషి చేసిన ఐడి పార్టీ సిబ్బందిని, పట్టణ ఎస్ఐ ని, హెడ్ కానిస్టేబుల్ నర్సిములు, కానిస్టేబుళ్లు సంజీవ్ రావు, ఓందేవ్, అస్లామ్, ఆనంద్, హరినేత్ర లను ఎస్పీ, డిఎస్పీ, సిఐ లు అభినందించారు.

## ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లీ పోలీస్-ప్రెస్ క్రికెట్ మ్యాచ్ లు...




**-క్రికెట్ మ్యాచ్ లను ప్రారంభించి క్రికెట్ ఆడిన జిల్లా ఎస్పీ..**
**రాజన్న సిరిసిల్ల జిల్లా జూలై 12 (మన వార్త ప్రతినిధి):**

జిల్లాలోని స్థానిక కళాశాల మైదానంలో శనివారం రోజున పోలీస్ మరియు ప్రెస్ మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లను జిల్లా నిర్వహించిన సందర్భంగా క్రికెట్ మ్యాచ్ ప్రారంభించే ముందు సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం మొదటగా పోలీస్ ఎ.టీమ్ మరియు సిరిసిల్ల ప్రెస్ మధ్య జరిగిన మ్యాచ్ లో పోలీస్ ఎ.టీమ్ గెలుపొందగా,రెండవ మ్యాచ్ లో పోలీస్ బి.టీమ్ మరియు వేములవాడ ప్రెస్ మధ్య జరుగగా వేములవాడ ప్రెస్ టీమ్ గెలుపొందగా ఫైనల్ మ్యాచ్ పోలీస్ ఎ.టీమ్ మరియు వేములవాడ ప్రెస్ టీమ్ అడగా మొదట బ్యాటింగ్ చేసిన పోలీస్ ఎ.టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఎ.టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.మొదటి ప్లేస్ పోలీస్ ఎ.టీమ్,రెండవ ప్లేస్ లో వేములవాడ ప్రెస్ టీమ్,మూడవ ప్లేస్ లో సిరిసిల్ల ప్రెస్ టీమ్.అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ వారు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు,జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు.ప్రెస్,పోలీసుల మధ్య మంచి సస్సంబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని.ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆట విడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.